# విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

**99492 22450**

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్
6-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 156

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

- కరీంనగర్, వరంగల్‌లను జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం
- గోదావరి పుష్కరాల్లో బాసర నుంచి భద్రాద్రి వరకు అభివృద్ధి
- రామడుగులోఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- కరీంనగర్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన



కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. 2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం అని సిఎం అన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం అన్నారు.


**కరీంనగర్, ప్రభాత సూర్య :** మేడారం సమ్మక్క- సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని అంటూ.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం. వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం అని అన్నారు.

2లో

## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

### రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్

### ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది



- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనుల...నినాదాలు..చివరకు వాకౌట్

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు.

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు.



## కెసిఆర్‌పై విషం కక్కుతున్న సిఎం రేవంత్

బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు

మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శ

2లో

## పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

### తులం బంగారంవ చ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి

### సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల, ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల

2లో





## పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్

కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం

## బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

ప్రచారంలో హామీలు గుప్పించిన బండి

### పన్నెండేళ్లుగా తెలంగాణలో


## బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

2లో



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు.



## ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి

నీటి సంరక్షణ మన అందరి బాధ్యత

సమర్థంగా నీటిని వినియోగిస్తే కరువు రాదు

సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో చంద్రబాబు

**అమరావతి, ప్రభాత సూర్య :** ప్రతి ఎకరాకు నీరిచ్చేలా నీటి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నీటి భద్రత అందరికీ కావాలి.. కానీ, సంరక్షణను చాలా మంది

## శ్రీవారికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా

జగన్‌ను దెబ్బతీయడమే బాబు లక్ష్యం

అందుకే వ్యవస్థలను వాడుకున్నారు

ఇప్పుడేమో శ్రీవారిని వాడుకుంటున్నారు

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

2లో



## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

## పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...
# రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు ఎరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు.

## ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి

పట్టించుకోవటం లేదన్నారు. రాష్ట్రంలోని 40 జీవనదుల నీటిని సమర్థంగా నియోగించుకుంటే కరవు అనేదే ఉండదని చెప్పారు. అమరావతిలో జరిగిన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పరుగెత్తే నీటిని నిలపండి, నడిచే నీటిని జలాశయంగా మార్చండి.. భూగర్భ జలాశయంలో నీటి నిల్వ పెరిగేలా చూడాలని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను రైతు సానుకూలప్రదేశ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. సాగునీటి సంఘాలకే నామినేషన్ కింద పనులు ఇస్తున్నందున.. ప్రతీ ఎకరాకూ నీరిచ్చేలా పనిచేయాలని సూచించారు. నీటి సంఘాల పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన పనులకు కూడా చెల్లింపులు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నీటి పన్నులు కూడా వసూలు చేసుకుని సమర్థంగా కాలువల నిర్వహణ చేసుకోవచ్చని వెల్లడించారు. 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించామని గుర్తు చేశారు. సరైన సమయానికే రబీ, ఖరీఫ్ సాగు కోసం నీరు ఇచ్చేలా ప్రణాళిక చేద్దామని పిలుపునిచ్చారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. తద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. రైతులు ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నీటి వినియోగదారుల సంఘాలు కూడా వివిధ బాధ్యతలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచే బాధ్యతతో పాటు కాలువలు, ప్రాజెక్టుల ద్వారా నీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఖమ్మం, ప్రభాత సూర్య :** సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.

## పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

**హుస్నాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు




ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు.

# కరీంనగర్‌కు రింగ్ రోడ్డు నిర్మిస్తాం

మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులోఅడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రు. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన- ప్రగతి బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని అన్నారు. పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు. పదేళ్లలో కనీసం పేదలకు డబుల్



బెడ్రూంలు కూడా ఇవ్వలేదు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్.. అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం అన్నారు. పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లోమోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి? రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్ అని సిఎం అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం. చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం. రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం.సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం. వరి వేస్తే ఉరి అనిమీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది. వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం.. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు.మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశాం.రెండేళ్లలో రూ.27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. రా ష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడని ఎద్దేవా చేశారు.

## శ్రీవారికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా

**తిరుపతి, ప్రభాత సూర్య :** వైసీపీ, మాజీ సీఎం జగన్‌ను నాశనం చేయాలని సీఎం చంద్రబాబు అనేక కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దానికోసం ఇప్పటి దాక వ్యవస్థలను వాడుకున్నారు.. ఇప్పుడు వేంకటేశ్వర స్వామిని వాడుకుంటున్నారని విమర్శించారు. దొరికిపోయిన దొంగలు అనేలా చంద్రబాబు, పవన్, బీజేపీ నేత మాధవ్ ప్రెస్ మీట్ ఉందన్నారు. తప్పులు చేసినందుకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని జగన్ డిమాండ్ చేస్తే.. ఉలిక్కిపడి చంద్రబాబు ఈరోజు ముగ్గురు నేతలను తీసుకుని వచ్చారన్నారు. అవసరం అయితే గొడ్డు మాసం తింటాను అని పవన్ కళ్యాణ్ చాలాసార్లు చెప్పారని ఆరోపించారు. చంద్రబాబుకు అమ్ముడుపోయి పవన్ కళ్యాణ్ ఇలా మాట్లాడారన్నారు. స్వామికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా?.. ఇంకా ఎవరు లేరా? అని ప్రశ్నించారు చంద్రబాబు హయాంలోనే వేలాది ఆలయాలు కూల్చివేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో మద్యం అమ్మారని.. బిర్యానీ తిన్నారన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇలా ఎన్నో దారుణాలు జరిగాయని విమర్శించారు.. మంచి పనులే చేస్తే అలిపిరి దగ్గరే చంద్రబాబుపై బాంబు దాడి ఎందుకు జరిగింది? సిట్ రిపోర్టులో ఏముంది...జబ్బు పడినా అవులు, అనారోగ్యంతో ఉన్న ఆవుల వల్ల కూడా అలా జరుగుతుందని రిపోర్టులో ఉంది,

## ప్రచారంలో హామీలు గుప్పించిన బండి

**కరీంనగర్, ప్రభాత సూర్య :** మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం.

## కెసిఆర్‌పై విషం కక్కుతున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు.

# ఓటు వజ్రాయుధం - డాక్టర్ కేశవులు ముదిరాజ్




**నల్గొండ ప్రభాత సూర్య :** రాష్ట్రంలో ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పురపాలిక పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం నల్లగొండలోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల కొసారి జరిగే మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. పార్టీలను చూసి కాకుండా మీకు స్థానికంగా అందుబాటులో ఉండేవారిని, సమస్యలు పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజ్, మంచి నీరు, పారిశుధ్యం, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో, అభివృద్ధి చేసే వారిని ఎంచుకోవాలని తెలిపారు. ఓటు విలువైనది అని చెబుతూ దానిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల్లోఎవరికి ఓటు వేయడం ఇష్టం లేకుంటే నోటా కు ఓటు వేయాలన్నారు. అంతేకాని ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయకుండా ఉండొద్దని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటునందున ఓటర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. వృద్ధులకు, వికలాంగులకు , మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. మున్సిపాలిటీలలో మహిళా ఓటర్లు, యువత ఓట్లు ఎక్కువ ఉన్నాయని వివరిస్తూ అభివృధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. కొన్ని మున్సిపాలిటీలలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుల్లో ప్రజలు ఎన్నికలు నిర్వహించాలని పెట్టాలని రోడ్డు మీదకు రావడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా ఓట్ల ద్వారా అభ్యర్థిని ఎన్నుకుంటామని తెలిపారు. విద్య వంతులు, మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ఓటరు గెలుపొందాలని కోరారు. ఈ సమావేశంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుధారాణి, దేవరగట్టు నాగలక్ష్మీరెడ్డి, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సలహాదారు కోట్ల రామలింగయ్య, ప్రొఫెసర్ కోటయ్య, నేలపట్ల సత్యనారాయణ, కొంపల్లి రమేష్, మర్రి గణేష్, తలారి ఉపేందర్ , శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## 26వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

### ఎస్ కే షఫీ కి మద్దతిస్తున్న వార్డు ప్రజలు

**క్రైమ్ ప్రభాత సూర్య ప్రతినిధి వనపర్తి:** వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ కే షఫీ,కైరున్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి,ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి ఆశీస్సులతో సాగిన ఈ ప్రచారంలో, వనపర్తి అభివృద్ధి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి హయాంలోనే అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నారు అని అన్నారు.వార్డ్ లో అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉందని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, వార్డు ప్రజలు ఓటర్లు తమ మద్దతు ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, కార్యకరలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 27వ వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం

### కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆవుల శ్రీలత రమేష్



**క్రైమ్ ప్రభాత సూర్య వనపర్తి:** వనపర్తి మున్సిపల్ పరిధిలోని 27 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలిగా కృషి చేస్తానని ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ 27 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్ అన్నారు గురువారం రామాలయ దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో వార్డులో ఉన్న రోడ్డు సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ తోపాటు అనేక సమస్యలను పార్కు ను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ తోపాటు చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులు ఏర్పాటు చేసి వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంచామని ప్రతి సమస్యలను పరిష్కరించామని తెలిపారు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు మాజీ మంత్రి మున్సిపల్ అధికారుల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు 27 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో రఘుబాబు.కృష్ణయ్య. ఖలీల్.శివశంకర్.సరోజమ్మ.రేణుక.రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం..

### యువ నాయకురాలు విభూది మహేశ్వరి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు లో తండ్రి విభూది నారాయణ తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. సాగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు తూడి మేగారెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు 9 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు..





## భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో కొత్తగూడెం లోని ప్రభుత్వ భూములను పరిశీలించిన: జిల్లా కలెక్టర్.ర్ బి. చంద్రశేఖర్

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 5:- (ప్రభాత సూర్య):** భూభారతి కేసుల పరిష్కారంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. మండలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములపై తహసిల్దార్ తో విచారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి తనిఖీ చేసిన తర్వాత తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చట్ట ప్రకారం ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు, గతంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములలో సాగు చేసుకుంటున్న రైతులు, కౌలు రైతులు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించేందుకు తహసిల్దార్లు చొరవ చూపాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్ లున్నారు.

## చిక్కులసత్తయ్య మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి5:** గట్టుపల్.మండల వెల్మకన్నె గ్రామానికి.చెందిన చిక్కుల సత్తయ్య హార్ట్ ఎటాక్ వచ్చి గత వారం రోజుల క్రితం మరణించాడు వారి మరణం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి గ్రామ శాఖ ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు అందజేశారు వారు కుటుంబాని పరామర్శించి ఎప్పుడైనా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటాది అని చెప్పారు ఈ కార్యక్రమంలో రావుల ఐలయ్య వనంరమేష్ తందారుపెల్లి లింగస్వామి ఉపసర్పంచ్ గంగనబోయిన మహేష్ .భీమనపల్లి సత్తయ్య రుద్రగోని వెంకటేశం భీమనపల్లి రవిశంకర్ భీమనపల్లి అచ్చయ్య వరుకుప్పలవెంకటేశం తురవెల్లి షేక్ గలాబ్ వల్లపు చంద్రయ్య షేక్ కరీం షేక్ సలీం పగిళ్ల గణేష్ తదిపర్లు పాల్గొన్నారు

## 42 వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి పబ్బు సాయి శ్రీ సందీప్ గౌడ్ ఇంటింటి ప్రచారం



**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 36 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పబ్బు సాయి శ్రీ సందీప్ గౌడ్ గురువారం ఇంటింటి ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు మరియు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమె రాలు ఏర్పాటుచేసి దొంగతనాల ను అరికట్టడం, ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మా ఆధ్వర్యంలో అందాయని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సేవ మాత్రమే నమ్ముకున్న ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ, ప్రజాసేవ ప్రధాన ఎజెండా యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో తోడ్పడుతానని నూతన పార్కును వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేపిస్తానని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పబ్బు వీరస్వామి, కత్తుల తులసీదాస్, కత్తుల సైదులు, కృష్ణ, గణేష్, అహలియా, మౌనిక, లక్ష్మీ, వజ్రమ్మ,నాగమణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జోరు ప్రచారం హోరు... గెలిచేది కాంగ్రెస్సే



**ప్రభాత సూర్య చండూర్:** గురువారం నాలుగు ఐదు మూడు నాలుగు ఐదు వార్డులలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వార్డు పర్యటన చేసి అభ్యర్థుల కోసం ప్రచారం చేశారు ప్రజల స్పందన చూసి అందరూ కూడా కాంగ్రెస్ అభ్యర్థులని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకుని త్వరలో ప్రతి ఒక్కరి సమస్యలను కూడా తీరుస్తామని అదేవిధంగా సిసి రోడ్ల మరియు మురికి కాలువలు అన్నిటికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చండూరు మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు,ఆరో వార్డు అభ్యర్థి కోడి శ్రీనివాసులు, నాలుగోవ వార్డు అభ్యర్థి జిల్లా ధనమ్మ ఐదవ అభ్యర్థి కాంట్రోతు సుగుణ తదితరులు పాల్గొన్నారు

## వెల్మకన్నె హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందుచేత




**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి. 5:** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మకన్నెలో ఈరోజు 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు గ్రామ పెద్దలైన శ్రీమతి శ్రీ రొయ్య విజయనరసింహ గార్లు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ రొయ్య నరసింహ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గమని,అందరూ బాగా చదువుకొని మండల స్థాయిలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం రావాలని ఆకాంక్షించారు. అలాగే వారి సతీమణి విజయ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని పదవ తరగతిలో ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయల నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.బి రాములు అలాగే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు



## 41వ డివిజన్లో బిజెపి అభ్యర్థి యానాల కర్ణాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 41వ డివిజన్ బిజెపి పార్టీ అభ్యర్థి యానాల కర్ణాకర్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచభూతాల సాక్షిగా, డివిజన్ ప్రజల ఆశీస్సులతో, మరియు నరేంద్ర మోడీ నాయకత్వంలో నల్గొండ కార్పొరేషన్ కు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి, సంక్షేమం చేస్తామని తెలిపారు. గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి దొంగతనాలను అరికట్టడం, ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందే విధంగా తోడ్పడుతామని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సేవ మాత్రమే నమ్ముకున్నానని, ప్రజాసేవ ప్రధాన ఎజెండా అని యువతి, యువకులకు ఉద్యోగ,ఉపాధి కల్పనలో తోడ్పడుతానని నూతన పార్కును వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేపిస్తానని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని కమలం గుర్తుపై ఓటు వేసే అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్,శంకర్ రెడ్డి, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి


### 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్.ఫిబ్రవరి 05. ప్రభాత సూర్య:** ఏడవ వార్డు అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని, తను ఆశీర్వదించి ఏడో వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతూ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏడవ వార్డులో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే ఏడవ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఏడవ వార్డు అభివృద్ధి సాధ్యమన్నారు. ఏడవ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

## మహిళా సంఘ బంధం భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్. ఫిబ్రవరి 5.ప్రభాత సూర్య :** మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం చౌటుప్పల్ మండలం లోని దామెర గ్రామంలో సంఘ బంధం భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమంను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు, ఉప సర్పంచ్ ఉప్పు నూతల నరసింహ,పబ్బు రాజు గౌడ్, బోయ దేవేందర్, ఏపీఎం ఊరి పక్క యాదయ్య ,సిసి నరసింహ, గ్రామపంచాయతీ పాలకవర్గం గొడుగు అశోక్ కుమార్, మంజుల, ఉడుగు అలివేలు, మండల సమాఖ్యసమైక్య కోశాధికారి,మండల అధ్యక్షురాలు కోలుకులపల్లి అలివేలు, జిల్లా కార్యదర్శి దీప కోశాధికారి రొడ్డే శంకరమ్మ, గ్రామ సంఘం కమిటీ మెంబర్లు, మహిళలు, నాయకులు బిక్షం, యాదయ్య, సత్యనారాయణ,మచ్చ గిరి, నారెడ్డి, రజిత, వినోద, గ్రామ సంఘం కమిటీ మెంబర్లు, మహిళలు పాల్గొనడం జరిగింది.



## మహిళా న్యాయవాది స్వప్న అమానుష హత్యను ఖండిస్తు న్యాయవాదుల విధుల బహిష్కరణ

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 5:- (ప్రభాత సూర్య):**చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు, యువ మహిళా న్యాయవాది స్వప్న అమానుష హత్యను మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తరుపున తీవ్రంగా ఖండిస్తు న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. హత్య చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బార్ కౌన్సెల్ ను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ, స్వప్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తు వారి కుటుంబ సభ్యులందరికీ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ బాధ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్,



సుదర్శనం రాంబాబు, లింగంపల్లి అంజయ్య, కోడిద సత్యనారాయణ, కర్ణం లింగయ్య, ధూపాటి మట్టయ్య, నరసింహారావు, వేణుగోపాల్, శ్రీదేవి, అలుగుబెల్లి స్వరాజ్యం, రాయారపు భాస్కర్, శీలం వీరేంద్ర నాయుడు, కందిబండ శ్రీనివాస్, బాలునాయక్, పెద్దమం కిరణ్, రంగారావు, మాతంగి సైదులు పాల్గొన్నారు.

## 4వ వార్డు అభివృద్ధికై వడ్డేపల్లి యాదగిరిని గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 05( ప్రభాత సూర్య):** 4వ వార్డు అభివృద్ధికై సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారినే గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోచంపల్లి పట్టణంలోని 4వ వార్డు నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు దేశాన్ని, రాష్ట్రాన్ని, మున్సిపల్ పట్టణాలను ఏలిన పార్టీలు అభివృద్ధి మరిచి మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపించాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటిదాకా పరిపాలన చేసిన పార్టీలు ఎందుకు పట్టణాలను అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు..? 74వ రాజ్యాంగ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొందని అందులో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ, విద్యా పరిరక్షణ, గృహ నిర్మాణము, రవాణా, మౌలిక వసతులు తీర్చవలసిన బాధ్యత ఆయా స్థానిక సంస్థలపైనే ఉంటుందని తేల్చి చెప్పారని కానీ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు వీటిని గాలికి వదిలాయని విమర్శించారు. పోచంపల్లి పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. పట్టణంలో ఏ వార్డు చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు, వీధి లైట్లు లాంటి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని తెలిపారు. ప్రధానంగా 4వ వార్డులో ఎక్కువ శాతం దళితులు, పేదలు నివసిస్తున్నారని వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఉపాధి, మురికి కాలువలు, సీసీ రోడ్లు లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని, వార్డును ఆనుకొని స్మశాన వాటిక ఉన్నదని దానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇరుకు రోడ్లతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు.వార్డులో ఉన్న ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే నిరంతరం ప్రజల ఉండి ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి నే వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ కోరినారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు పోన్నమోని కృష్ణ, బుగ్గ లక్ష్మయ్య, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం, గుర్ర బాలయ్య, నల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 04 వార్డు అభ్యర్థి శ్రావ్య మహేందర్ గౌడ్ ను గెలిపించండి.

### ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి05:** బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.గత పది సంవత్సరాల కాలంలో నర్సాపూర్ మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశామన్నారు.నర్సాపూర్ అభివృద్ధి ఒక బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీల పేరిట అమాయక ప్రజలను మోసం చేసిందన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 26 నెలలు పూర్తి అయినా కూడా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూపాయి ఇవ్వలేదన్నారు.కావున అందరికీ అందుబాటులో ఉండి నర్సాపూర్ అభివృద్ధికోసం కృషి చేసే నాయకులకు పట్టం కట్టాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,నాయకులు పండుగ రవి కుమార్, మెరాజ్, హత్నూర సర్పంచి నల్లోల్ల ఎల్లయ్య,మన్నే రమేష్, కృష్ణ, అగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర కృష్ణ గౌడ్ దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర మహిపాల్ గౌడ్ ల తండ్రి మియాపూర్ గ్రామవాసి కీ.శే. తాండ్ర కృష్ణ గౌడ్ దశదిన ఖర్మ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్, కుడుకుంట్ల రాంబాబు, సురేష్ , సత్యరాజ్, కామినేని వాసు, సత్తి రెడ్డి, కృష్ణాగౌడ్, ఉరిటి వెంకట్రావ్, మోహన్ ముదిరాజ్ , ఎల్లెంకి శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్ట్ లు మల్లని అశోక్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పుర ప్రముఖులు పాల్గొని పూలు సమర్పించి అంజలి ఘటించారు.



## అంగరంగ వైభవంగా శోభయాత్ర

### భక్తులకు దర్శనమిచ్చిన రామలింగేశ్వర స్వామి

**పెబ్బేరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య:** పెబ్బేర్ పట్టణంలో శ్రీ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో. శివ గురుస్వాముల ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి వారికి గురువారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం నుండి ఉదయం ఏడు గంటలకు శోభయాత్రకు బయల్దేరి విధి వీధిలో రామలింగేశ్వర స్వామి , భక్తులకు దర్శనమిచ్చారు శివ స్వాములు , హిందూ బంధువులు, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం. అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివ . వెంకటేష్. మన్యం. నరసింహ. మైసూరు. శివ శంకర్ గౌడ్.తరుణ్ . రాము. శివ స్వాములు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలి

## గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులకు సీఎం కప్పు ప్రత్యేక వేదిక.. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి





**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులతో కలిసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ... పూర్వం రోజుల్లో క్రీడలకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదని, గ్రామీణ ప్రాంతంలో ఆటలాడుదాం అనుకున్న మైదానాలు ఉండేవి కావని, రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక సీఎం కప్పు మొదటి ఎడిషన్, రెండవ ఎడిషన్ ద్వారా లక్షల్లో విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ఘనపరుస్తున్నారన్నారు. జీవితంలో ఓడిపోతే చెడిపోయినట్లు కాదని, ఓటమి అనేది గెలుపు కోసం నిరంతరం శ్రమించే యోధులుగా చరిత్రలో నిలుస్తారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను వారి నైపుణ్యతను బట్టి అకాడమీలో చేర్పించి ప్రత్యేక శిక్షణ ఇప్పించి జాతీయస్థాయిలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. యువత ఎలాంటి చెడు వ్యసనాలకు వెళ్ళొద్దని ప్రజా ప్రభుత్వం యువత కోసం మానసిక ఉల్లాసం, క్రీడా దృఢత్వం , క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు సీఎం కప్పు మొదటి ఎడిషన్, రెండవ ఎడిషన్ వంటి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వా హాయంలో క్రీడారంగానికి 10 ఏళ్ల కాలంలో 350 కోట్లు కేటాయించి, క్రీడాలను, క్రీడాకారులను, విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో రెండేళ్ల కాలం వ్యవధిలో 850 కోట్లు కేటాయిస్తూ.. క్రీడాకారుల కోసం ఉన్న పాత జీవోలను మారుస్తూ... కొత్త పాలసీలను తెచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్, డీఈవో అబ్దుల్ గని, సురేందర్ రెడ్డి, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుద్ధుని విగ్రహ మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ..

## కొత్తూరు 1989, 90 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల స్ఫూర్తిదాయక చొరవ శాంతి సమానత్వ సందేశాలపై ప్రసంగాలు..



**హైదరాబాద్ ప్రభాత సూర్య:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రతిష్ఠించిన బుద్ధుని విగ్రహానికి మూడవ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ బుద్ధుని విగ్రహాన్ని 1989,90 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస జ్ఞాపకంగా మరియు సమాజానికి శాంతి, అహింస, సమానత్వ సందేశాన్ని అందించాలనే సంకల్పంతో 05-02-2023 తేదీన ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగిన నాటి నుంచి ప్రతి సంవత్సరం బుద్ధుని జయంతి, వార్షికోత్సవాలను నిర్వహిస్తూ, బుద్ధుని బోధనలను యువతకు చేరువ చేసే కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు కొనసాగిస్తున్నారు. అదే క్రమంలో 05-02-2026 తేదీన మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి, ధూపదీప నైవేద్యాలతో నివాళులు అర్పించారు. అనంతరం బుద్ధుని బోధనలు శాంతి, అహింస, మానవత్వం, సమానత్వం నేటి సమాజానికి ఎంత అవసరమో వక్తలు వివరించారు. విద్యతో పాటు విలువలు కూడా అవసరమని, బుద్ధుని జీవితం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల పట్ల పూర్వ విద్యార్థుల అనుబంధం స్పష్టంగా కనిపించిందని కళాశాల అధ్యాపకులు అభినందించారు. పాత విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ఇలాంటి కార్యక్రమాలు మరెందరో విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలని పలువురు అభిప్రాయపడ్డారు. మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించబడింది. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బుద్ధుని సందేశాలు తరతరాలకు చేరాలనే సంకల్పాన్ని పూర్వ విద్యార్థులు మరోసారి స్పష్టం చేశారు.

# సీఎం స్థాయిలో ఉన్న వారు ఇలాంటి మాటలు మాట్లాడడం హేయం




**మిర్యాలగూడ ,ఫిబ్రవరి 5 :-( ప్రభాత సూర్య):** సీఎం అనే ఉన్నత స్థానంలో ఉన్నానని మరిచి రేవంత్ రెడ్డి రౌడీ లాగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతికి బాట సభలో మాట్లాడడం విడ్డూరంగా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక్క రక్తం చుక్క చిందించకుండా అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముమ్మాటికి జాతిపిత అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావును తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మం కు పంపిస్తున్నావుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పల్నాడుకు చెందిన వ్యక్తి కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ నేత సాధకుడు పుణ్యాన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఈరోజు ముఖ్యమంత్రి అయ్యావని పరోక్షంగా రేవంత్ రెడ్డి చెప్పారు. నేను మాట్లాడితే రేవంత్ రెడ్డి పరువంతా పోతుందని నక్కజిత్తుల మారివి నువ్వా నేనా ఒక్కసారి నువ్వు గుర్తు చేసుకోవాలని అన్నారు. నువ్వు చంద్రబాబు కాలు మొక్క లేదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను మాట్లాడితే నువ్వే ఇబ్బందుల పాలవుతావు, నోటికి అడ్డుపద్దు లేకుండా మాట్లాడటం సరికాదని ప్రజలు క్షమించరన్నారు. పైరవీలు బ్లాక్మెయిల్ తోనే కాలం గడుపుతున్నారన్నారు. రేవంత్ అజ్ఞాని అని జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడన్నారు. దుర్భాష వల్ల సీఎం పీఠం విలువ తగ్గిపోతుందని ఆ సీటు విలువలను కాపాడాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ఒక్క నయా పైసా అభివృద్ధి జరగలేదన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి అంతా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. మిర్యాలగూడ పట్టణ ప్రజలను తప్పుదోవ పట్టించి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మోసం చేశారని, పట్టణ శివారులో ఎలాంటి ప్రభుత్వ స్థలాలు లేవని అలాంటి సమయంలో పిచ్చి మాటలు మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని ప్రశ్నించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీపై గులాబీ జెండా జండా ఎగిరేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర యువనేత నల్లమోతు సిద్ధార్థ. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంపత్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ వీర కోటిరెడ్డి డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు ఏ.నాగార్జునచారి నాయకులు హాథీరాంనాయక్. కట్టా మల్లేష్ గౌడ్. చిర్రమల్ల మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.



## ఉచిత డెంటల్ & హెల్త్ క్యాంప్ ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సాయి మంచికంటి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల కీర్తిశేషులు మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ గుప్త జ్ఞాపకార్థం ఉచిత డెంటల్ & హెల్త్ క్యాంప్ ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్- ప్రమీల, డాక్టర్ మంచికంటి వెంకటేష్ ఎండిఎస్ మాక్సిల్లోఫేషియల్ ప్రోస్టోడాంటిస్ట్ & ఇంప్లాంటాలజిస్ట్ , డాక్టర్ మంచికంటి రాజేశ్వరి కాస్మెటిక్ డెంటల్ సర్జన్, డాక్టర్ గుత్త శశిధర్ రెడ్డి యశోద వైద్య నిపుణులు,ఉస్మానియా వైద్య నిపుణులు డాక్టర్ ఫాల్గున్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ & హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేసి ఈసీజీ చెకప్ లు కూడా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ లోని సాయి మంచికంటి ఆసుపత్రిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, వార్డు మెంబర్లు, సూరపల్లి వెంకటేష్, సింగపంగా ప్రశాంతి రమేష్,మాజీ ఎంపీటీసీ బచ్చన్న గోని గాలయ్య, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, గునిగంటి రాజు, మారగోని శంకర్, బద్దుల మురళి, కొండ నవీన్ యాదవ్, ఈసం శివకుమార్, మహ్మద్ అర్షద్, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ధనావత్ బిక్కు నాయక్ కు సేవా పతకం సన్మానించిన టూ టౌన్ పోలీసు సిబ్బంది





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 5:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ధనావత్ బిక్కు సన్మానించారు. హెడ్ కానిస్టేబుల్ ధనావత్ భిక్కు 1992 రోజున పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా జాయినయ్యి అప్పటి నుండి ఇప్పటి వరకు అనగా దాదాపు 34 సశీవత్సరాలు పబ్లిక్ సర్వంట్ గా విధులు నిర్వహిస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ కు అశేష సేవలు అందిస్తూ, తన వంతుగా త్రిపురారం మండలం బుద్ది తండా అనే గ్రామాన్ని దత్తత తీసుకొని ఆ గ్రామంలోని యువతకు మార్గదర్శకునిగా ఉంటూ, 2011లో బుద్దితండా గ్రామస్తుల సహకారం తో సారా రహిత గ్రామంగా తీర్చిదిద్ది, ఆ గ్రామానికి తన వంతుగా వివిధ రకాలుగా సామాజిక సేవలు అందించి, డ్యూటీ పరంగా వివిధ సేవా కార్యక్రమాలలో చురుకుగా పని చేస్తూ విశేష సేవలు అందించాడు. అంతేకాకుండా 1999 సంవత్సరంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా జంకుతండా గ్రామంలోని స్కూల్ బిల్డింగ్ కట్టడం కొరకు ప్రజల సహకారంతో 10వేల రూపాయల కాంట్రిబుషన్ కలెక్ట్ చేశారు. త్రిపురారం, నిడమానూర్ మండలంలో వేసవి కాలంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి పేద ప్రజల దాహాన్ని తీర్చి ప్రజల మనసులను గెల్చుకొన్నాడు. చదువుకొనే పేద విద్యార్థులకు తన స్వంత డబ్బులతో టై, బెల్టులు, ఆట వస్తువులు, వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. త్రిపురారం మండలశీ ఐఐటి, ఎన్ఐటి విద్యార్థులను తీసుకొని వచ్చి చదువు విలువ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.. 2013లో త్రిపురారం మండలంలో ఇంకుదు గుంతల గురించి ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించారు. తన విదులు ఎంతో నిబద్దతతో సక్రమంగా నిర్వహిస్తూనే వివిద రకాల సామాజిక సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను గెలుచుకొని, పోలీస్ డెపార్ట్మెంట్ కు మంచి పేరు తెచ్చిన మిర్యాలగూడ టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ధనావత్ భిక్కునాయక్ సేవా పతకం పొందిన సందర్భంగా టూ టౌన్ సీఐ జెట్టి సోమనర్సయ్య ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ బీ.రాంబాబు, ఎస్ఐ రమేష్, ఎఎస్ఐ మట్టయ్య, హెడ్ కానిస్టేబుల్ బుచ్చిరెడ్డి, స్వర్ణనాయక్, యాదగిరిరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కానిస్టేబుల్, హోం గార్డ్ లు పాల్గొన్నారు.



## ఆదరించండి 13వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా

### బీజేపీ అభ్యర్థి వనముల బుచ్చేష్ యాదవ్

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి05:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో గురువారం బీజేపీ బలపర్చిన అభ్యర్థి వనముల బుచ్చేష్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 13 వార్డు నుండి తనను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బుచెష్ యాదవ్ మాట్లాడుతూ తనను వార్డు సభ్యులుగా గెలిపిస్తే వార్డు సమస్యల పరిస్కారంకోసం అవినీతి రహిత పాలనను అందిస్తామన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు.వార్డులో అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి చేస్తా అన్నారు.ప్రజల ఆరోగ్యాల కోసం 6 నెలలకు ఒక సారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.వార్డు ప్రజల దాహార్తి తీర్చడానికి మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వార్డులో నిరంతర శానిటైజేషన్ ప్రక్రియ దోమల నివారణకై కృషి చేస్తా అన్నారు.కావున తనను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వార్డు అభివృద్ధికోసం మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు సహకారంతో నిధులు తీసుకొచ్చి వార్డు సమగ్రాభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో బి జె పి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలుగవ వార్డు అభివృద్దే దేయంగా పనిచేస్తా

### బీజేపీ నాల్గవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రాజమణి మురళీధర్ యాదవ్



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 05 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో బిజెపి మున్సిపల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజమణి మురళీధర్ యాదవ్ ఇంటింటి ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో తన భర్త కౌన్సిలర్గా గెలిచి మున్సిపల్ చైర్మన్ గా నాలుగు సంవత్సరాలు నర్సాపూర్ పట్టణాన్ని పాలించారని తన భర్త చేసిన అభివృద్ధి ఈరోజు తనను గెలిపిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అలాగే పట్టణ అభివృద్ధి కోసం తన భర్త విశేష కృషి చేశారన్నారు. తను గెలిపిస్తే నాల్గవ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నందున ఎంపీ రఘునందన్ రావు గారి సహకారంతో నిధులు తీసుకువచ్చి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ కెమెరాలు, మహిళలకు పెన్షన్లు, రేషన్ కార్డుల సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. తనను నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపిస్తే వార్డును మున్సిపాలిటీలోనే మొదటి స్థానంలో అభివృద్ధి చేసి నిరూపిస్తానని ఆమె తెలిపారు. ఆమె వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలనీ స్థలాల జోలికొస్తే కొట్లాడుతాం

### శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి





**గండిపేట, : ప్రభాత సూర్య:** ప్రజల సమస్యల పరిష్కారానికి నెక్నాంపూర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ స్థలాలను కాపాడి తీరుతామని కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. కాలనీ కోసం వదిలిన స్థలాల జోలికివస్తే ఎంత దూరమైనా వెళ్తామని వివరించారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా రూ.30 కోట్ల విలువచేసే 1250 గజాల పార్కు స్థలం, 800 గజాల కమిటీ హాల్ స్థలం, 600 గజాల సెప్టిక్ ట్యాంక్ స్థలంలో ఆక్రమణ చేసి చేపట్టిన కట్టడాలను అడ్డుకునేందుకు హైడ్రాకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు కోర్టును ఆశ్రయించడంతో న్యాయంగా గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టి వాటిని అమాయకులకు అమ్మి సొమ్ము చేసుకుందామని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్యలను అడ్డుకుంటామని, న్యాయపరంగా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. కాలనీ స్థలాన్ని కాపాడుకునేందుకు కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### పలు వార్డులలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచార కార్యక్రమం



**చౌటుప్పల్.ఫిబ్రవరి 5 క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ లో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికలలో భాగంగా గురువారం 19,09,10, 11, 02 వార్డులలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చౌటుప్పల మున్సిపాలిటీ పదో వార్డ్ లో బొడిగే బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎండీ ఖదీర్, మారుపాక నరేష్ గౌడ్లు మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అన్ని వార్డుల్లోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రేప రమ్య రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పదో వార్డు నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పల్చం సత్యం, పల్చం శీను, మహమ్మద్ చాంద్ పాషా,చింతల మహేందర్, ఎండి హజీజ్, ఏ శంకర్, పోలోజు శ్రీనివాసచారి, ఎరుకల సాయిగౌడ్, దీప నరేష్,కానుగు మధు, ఎండి సమీర్, భరత్, మెరుగు ప్రవీణ్,ఎక్కల దేవి, హరీష్,ఎండి ఆజం, రాచకొండ బన్నీ, దీప సిద్ధార్థ,అన్నం కైరం కొండ, శ్రీనివాస్,బాలరాజ్, పార్టీ కార్యకర్తలు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 05:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ - జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారంమున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారాకేటాయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి.. సేవకురాలిగా అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి

### 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గూగులోతు అరుణ శంకర్



**చౌటుప్పల్.ఫిబ్రవరి 05. ప్రభాత సూర్య::** 18 వ వార్డు అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని,తనను ఆశీర్వదించి 18వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతూ18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గూగులోతు అరుణ శంకర్ గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 18వ వార్డులో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే 18వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే 18 వ వార్డు అభివృద్ధి సాధ్యమన్నారు. 18 వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో 18 వ వార్డు ఇన్చార్జి దోనూరు జయపాల్ రెడ్డి, కాసోజు గోవర్ధన చారి, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, లింగాచారి, భారీ సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

మిర్యాలగూడ , ఫిబ్రవరి 5:- (ప్రభాత సూర్య): మునిసిపల్ సాధారణ ఎన్నికలు - 2026లో భాగంగా మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని మునిసిపల్ ఎన్నికల నోడల్ అధికారి, ఎన్నికల పరిశీలకులు రమేష్ కోరారు. స్థానిక కళాభారతి మిని ఆడిటోరియంలో ప్రెసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ ఆఫీసర్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే ఎన్నికల ప్రక్రియను నిస్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. వత్తిడులు, భయభ్రాంతులకు గురికాకుండా పని చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్స్ బాలు, జి. కోటయ్య, సైదిరెడ్డి, జోనల్ ఆఫీసర్స్, రిటర్నింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.





## ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 9వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గా శ్రీమతి, అంజలి సంతోషి దస్తగిరి

**పటాన్చెరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య :** మండలం లోని ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 9వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గా శ్రీమతి, అంజలి సంతోషి-దస్తగిరి లు నిలిచారు. ఈ దంపతులు చిట్కూల్ లో ని తొమ్మిదో వాడ లో నివసిస్తున్నారు.అందరికి సుపరిచితులు మరియు దస్తగిరి కి వార్డులోని అన్ని సమస్యలు అతనికి పూర్తిగా తెలిసినవాడు అక్కడి స్థానికుల కు మంచి చెడులకు ముందుంటారు. అని స్థానికులు చెప్తున్నారు.కావున మేము శ్రీమతి అంజలి సంతోషి దస్తగిరి ని గెలిపిస్తాము అని స్థానికులు చేబుతున్నారు. మరియు వీరు 9వార్డు సభ్యులందరికి ఎయిర్ కండిషన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, ప్రచారం చేస్తున్నారు.వీరిని చాలాబాగా అందరిస్తున్నారు.

# 4 లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఉరి తాళ్లు..

### పెట్టుబడిదారుల మేలు కోసమే ఈ కోడులు..

### కార్మికులోకం తెగించి పోరాడాలి...

### కార్మికులు, రైతులు, కూలీలు కలిసి 12న చేస్తున్న దేశవ్యాప్త సమ్మె...

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 05:** ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కార్మిక వర్గం ఐక్యంగా కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి ఉరితాళ్లుగా ఉన్న లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, తెగించి పోరాడాలని, 12న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, కూలీలు కలిసి చేస్తున్న మహత్తరమైన పోరాటమని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య అన్నారు. గురువారం బొంతపల్లి లో ఫిబ్రవరి12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని జరిగిన" సమ్మె సదస్సు" కు కే రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. వాటితో కార్మిక వర్గానికి తీవ్ర నష్టమని అన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కార్మిక సంఘాల పట్ల చులకన చూడడం కార్మిక సంఘాలు అభివృద్ధికి ఆటంకంగా మారాయి అనడం సరికాదని అన్నారు. కార్మికుల కర్షకుల శ్రమ లేనిదే సంపద అభివృద్ధి లేదని అన్నారు. లేబర్ కోడ్స్ తో కార్మికుల హక్కుల మీద తీవ్రమైన దాడి జరుగుతుందని అన్నారు. 29 కార్మిక చట్టాలు ఉన్నప్పుడే వాటిని అమలు చేయకుండా కార్మికులను యాజమాన్యాలు తీవ్రమైన శ్రమదోపిడికి పాల్పడ్డాయని అన్నారు. లేబర్ కోడ్స్ తో మరింత శ్రమ దోపిడిని యాజమాన్యాలు పాల్పడడానికి అవకాశం దొరికిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు కార్మికులతో పాటు రైతు కూలీ ఉద్యోగులకు వ్యతిరేకమైన విధానాలకు పాల్పడుతుందని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని అన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె జాతీయ కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ సదస్సుకు శ్రీధర్ రావు అధ్యక్షత వహించాడు, ఈ సదస్సులో టిఐడిసి జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, డక్కన్ ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్, న్యూ ల్యాండ్ యూనియన్ నాయకులు రవి తదితరులు మాట్లాడుతూ సమ్మెను జయప్రదం చేస్తామని వారు అన్నారు. సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సిఐటియు నాయకులు నరసింహ గౌడ్, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# 13వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

### కాంగ్రెస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి

### 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్

**చౌటుప్పల్.ఫిబ్రవరి 05. ప్రభాత సూర్య :** 13 వ వార్డు అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని,తనను ఆశీర్వదించి 13వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతూ13 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 13వ వార్డులో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే 13వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే 13వ వార్డు అభివృద్ధి సాధ్యమన్నారు. 13 వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఆలోచనలతో ఉన్నవారికి అధికారం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ గా తనని గెలిపిస్తే అన్ని రంగాలలో ముందుండి ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. అందరిని సమాన దృక్పథంతో చూస్తూ ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 8వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గా ముదలేకర్ ఆశ.



**పటాన్చెరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య :** మండలం లోని ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 8వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గా ముదలేకర్ ఆశ నిలిచారు. చిక్కుల్లో ని 8 వాడ లో వీరు నివసిస్తున్నారు.ప్రజలందరికి సుపరిచితులు మరియు ముదలేకర్ ఆశ కు వార్డులోని అన్ని సమస్యలు పూర్తిగా తెలిసినవారు అక్కడి స్థానికుల కు మంచి చెడులకు ముందుంటారు. అని స్థానికులు చెప్తున్నారు.కావున మేము ముదలేకర్ ఆశ ని గెలిపిస్తాము అని స్థానికులు చేబుతున్నారు. మరియు వీరు 8వార్డు సభ్యులందరికి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, ప్రజలని కోరుతున్నారు.ప్రచారం లో 8వార్డ్ ప్రజలు ఆదరిస్తున్నారు, అని తెలిపారు.

# హిమాయత్ సాగర్ లో కూల్చివేతలు

### ఎమ్మెల్యేపై, అగ్రవర్ణాలపై మండిపడ్డ స్థానికులు



**గండిపేట, : ప్రభాత సూర్య:** హైదరాబాద్ కు కూతవేటు దూరం హిమాయత్ సాగర్ అతి పురాతన ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆలయం ఆవరణలో ఉన్న మూడు షట్టర్లు రాజేంద్రనగర్ మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. కూల్చివేతలను స్థానికులు తీవ్రంగా ఖండించారు. ఆలయ కమిటీలో దళితులను చేర్చుకున్నందుకు అగ్రవర్ణాల వారు వ్యతిరేకించారు. నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద కూల్చివేతలు చేపట్టారు. దళితులు, ముస్లిం ఆలయ కమిటీ లో ఉండకూడదంటూ, రాజేంద్రనగర్ మున్సిపల్ అధికారులకు కొంత మంది అగ్రవర్ణాలు ఫిర్యాదు చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఒత్తిడితో ఉదయం 5 గంటలకు కూల్చివేతలు చేపట్టారని, కులం, మతం అంటూ గ్రామంలో చిచ్చు పెడుతున్నారంటూ ఆరోపణలు చేశారు. గ్రామంలో అందరూ కలిసి ఉండడం అగ్రవర్ణాలు ఓర్వలేక పోతున్నారు. రాజకీయంగా ఎమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని,అధికారంతో గ్రామంలో మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెడితే ఊరుకోం అంటూ ఎమ్మెల్యే ను స్థానికులు హెచ్చరించారు.

# ఘనంగా శారదా విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు: పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**గండిపేట, : ప్రభాత సూర్య:** శారద విద్యానికేతన్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శిల్ప కళావేదికలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చందన,మాజీ కౌన్సిలర్ ఉషారాణి, క్యాతం అశోక్ యాదవ్, ఎస్.రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. విద్యార్థులు 30 కి పైగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆహుతులను అలరించారు. ముఖ్య అతిథులు బెస్ట్ స్టూడెంట్స్ కు మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా కల్చరల్ ప్రోగ్రామ్స్ లో, స్పోర్ట్స్ లో, కరాటే, అన్ని అంశాల్లో ప్రతిభ కనబరచాలని, విద్యార్థులు మొబైల్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. శారదా విద్యానికేతన్ విలువలతో కూడిన నాణ్యమయిన విద్యను, సేవాభావంతో అందిస్తున్నారని కరస్పాండెంట్ పూర్ణిమ భరత్ కుమార్ తెలియజేశారు. ప్రిన్సిపల్ నీరజ గారు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపుతున్న చొరవను అభినందించారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని సూచించారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట, :** ప్రభాత సూర్య: డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్లైన్ పనులను రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జలమండలి, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యతలో రాజి లేకుండా పనులలో నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో నిర్ణీత



సమయంలో పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఇకనైనా విమర్శలు చేసే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేర్చుకోవాలన్నారు. మాటలు కాదు చేతలు చూపిస్తామని పనులు జరుగుతాయని అన్నారు. పనులపై అవగాహన లేని మాటలు మానుకోమని డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ తీవ్రంగా ఖండించారు. అలాగే అభివృద్ధి పనులలో నాణ్యత కొరవడితే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోద పాండుయాదవ్, రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, బుచ్చి రెడ్డి,దయానంద్, సతీష్, శివరాజ్, రవి, మల్లికార్జున్, చెన్నప్ప, సదానంద్, సంజు, యాదగిరి, లడ్డు, బుగ్గయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్థలంలో నిర్మించిన ప్రహారీ గోడను కూల్చిన దుండగులు

### అడ్డుకున్న యజమాని, పోలీసులకు ఫిర్యాదు

**గండిపేట, : ప్రభాత సూర్య:** రాజేంద్రనగర్ లో భూ వివాదం తీవ్రకలకలం రేపింది. సన్ సిటి వద్ద ఓ ప్రైవేట్ స్థలంలో నిర్మించిన ప్రహారి గోడను జేసిబీతో కొందరు దుండగులు కూల్చి వేశారు. దౌర్జన్యంగా ప్రైవేట్ స్థలం లోకి ప్రవేశించిన 100 మంది హంగామా చేశారు. దీంతో కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసిన స్థల యజమాని, ఇరువురికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థల యజమాని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..1935వ సంవత్సరంలో హైదర్ షాకోట్ సర్వే నెంబర్ 16,17,18,19 లో ఉన్న 39.24 ఎకరాలను రవి యాదవ్ కుటుంబీకులు కొనుగోలు చేశారు. 39 ఎకరాల వ్యవసాయ పొలాన్ని యజమాని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. అందులో 21 ఎకరాల పొలాన్ని 1971 సంవత్సరంలో ఇండియన్ ఆర్మీకి యజమానికి ఇచ్చారు. సర్వే నెంబర్ 18/4 లో ఉన్న 33 గుంటల స్థలంలో వివాదం నెలకొందన్నారు. కొంత మంది ఆ స్థలం తమదంటూ దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి జేబీలతో దుండగులు రెచ్చిపోయారని ఆరోపించారు. భూములకు రెక్కలు రావడంతో కబ్జాదారులు ఖరీదైన భూములపై కన్నేశారు. ఈ భూమి తమదంటే తమదంటూ గొడవ పెట్టుకున్నారన్నారు. ఈ మేరకు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ దౌర్జన్యం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని యజమాని కోరాడు.





# న్యాయవాది స్వప్న హత్య కేసులో
# నిందితులను కఠినంగా శిక్షించాలి

### ఉప్పర్ పల్లి కోర్టు న్యాయవాదుల డిమాండ్

**గండిపేట, : ప్రభాత సూర్య:** న్యాయవాది స్వప్న హత్య కేసులో నిందితులను తక్షణమే శిక్షించాలని రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి కోర్టు న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఉప్పరపల్లి నేషనల్ హైవేపై ఉప్పరపల్లి కోర్ట్ న్యాయవాదులంతా ధర్నా నిర్వహించారు. స్వప్న హత్య కేసును పోలీసులు గత మూడు వారాలుగా ఇప్పటివరకు ఎలాంటి దర్యాప్తు చేయకుండా నిందితులను అదుపులోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్వప్న న్యాయవాదిని తన సొంత అన్ననే దారుణంగా హత్య చేశాడన్నారు. ఈ హత్యకు గల కారణాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ దర్యాప్తు కానీ కేసు నామరూపం మాత్రమే నమోదు చేసుకొని గత మూడు వారాలుగా ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా వివరిస్తున్నారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఇప్పటికే ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో నిందితుని శిక్షించకుండా అదుపులోకి తీసుకున్న పోలీసులు వివరిస్తే దీని ఉగ్రతత్వం చేస్తామని రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయవాదులు నేషనల్ హైవేపై రాస్తారోకో చేస్తూ ప్రభుత్వానికి మరోసారి విన్నపం చేస్తున్నామన్నారు. వెంటనే నిందితుని అరెస్టు చేయాలని శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ఏదులాపురం 23వ డివిజన్ లో బిఆర్ఎస్ దే గెలుపు

### విస్తృత ప్రచారంలో ధీమా వ్యక్తం చేసిన అభ్యర్థి అడ్డాకుల శారద

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 23వ డివిజన్ లో సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి విస్తృత పర్యటనలో తన గెలుపే తథ్యం అని అడ్డాకుల శారద ధీమా వ్యక్తం చేశారు. ఏదులాపురం 23వ డివిజన్లో సిపిఎం కార్యకర్తలు, నాయకులు, తన బిఆర్ఎస్ సైన్యంతో అడ్డాకుల శారద గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకుల శారద మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం సాధించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల గుండెల్లో ఎప్పటికీ స్థిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న ఆరు గ్యారెంటీలు అడుగంటి పోయాయని, ప్రజలు మరలా బిఆర్ఎస్ అధికారాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయిందని తన గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు. ఓటర్లు కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి 23వ డివిజన్ ప్రజలకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## మళ్లీ నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.. ఒకటో వార్డ్ కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి,...

**ప్రభాత సూర్య ఆలేరు 5:** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డులో కౌన్సిలర్ గా మళ్లీ గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తానని 1 వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది ఐదు సంవత్సరాలుగా 1వ వార్డు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. కాగా మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, అనేక అభివృద్ధి పనులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో చేస్తానని అన్నారు. అంతేకాకుండా 1 వార్డు ప్రజలు అందరూ ఒక నాయకునీగా కాకుండా నన్ను సేవకునిగా భావించాలని కోరారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించి మళ్లీ సేవ చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను వ్యక్తం చేశారు.

## 4 వ వార్డ్ సిపిఎం అభ్యర్థి మోరీగాడి భాగ్యలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించండి.,...

**ఆలేరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య :** ఆలేరులో నాలుగో వార్డ్ సిపిఎం అభ్యర్థి మోరిగాడి భాగ్యలక్ష్మి గెలుపును కోరుతూ మహాలక్ష్మి రైస్ మిల్ జంగాల కాలనీ ,ఆదర్శ్ నగర్ కాలనీలలో సిపిఎం నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని రానున్న మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారు ప్రజల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే అభ్యర్థులను గెలిపించుకోవడం వలన ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పాలకవర్గంలో ప్రజా గొంతుకగా పనిచేస్తారని అలా కాకుండా ధన రాజకీయాలకు ప్రలోభాలకు లోనైతే ప్రజా కంటక పాలకులను ఐదు సంవత్సరాలపాటు ప్రజలు భరించవలసి వస్తుందని అన్నారు. గత పాలకవర్గంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయని పట్టణంలో మురుగు కాలువల నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం, కమ్యూనిటీ హాల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గం విఫలమైందని ఐదు సంవత్సరాల కాలంలో కనీసం చెత్త డంపింగ్ యార్డ్ ను సైతం ఏర్పాటు చేసుకోవాలని దీన వ్యవస్థలో మున్సిపల్ వర్గం గడిచిపోయిందని అన్నారు రాబోయే పాలవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజా సమస్యలపై నిరంతరం పాలకవర్గాన్ని నియదీసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మోరీగాడి రమేష్, జూకంటి పౌలు, వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్ ,ఘనగాని మల్లేష్, బొప్పిరి యాదగిరి, మోరిగాడి అజయ్ ,మోరిగాడి భాగ్యలక్ష్మి , మొరిగాడి పుష్ప, మద్దెల కుమార్ ,యాసారపు ప్రసాద్ ,మొరిగాడి అంజయ్య, గొడుగు దాసు ,మోరిగాడి అనిత, శ్రీమాన్, బాబు ,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## అహంకారం నడినెత్తికెక్కింది...



### తోలు తీసి కింద కూర్చోబెడతాం
### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి,



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** పనిచేసుకోవడం తప్పన్నట్లు అవహేళన చేస్తూ మాట్లాడడం వారి లేకితనానికి నిదర్శనం అని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి అన్నారు. వనపర్తిలో గురువారం నిర్వహించిన 4,5,1, 15,16,17, 18,19,20, 21, వార్డులకు సంబంధించిన కార్నర్ మీటింగ్‌లో డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డితో కలిసి మాట్లాడారు వనపర్తి నియోజకవర్గం లో బీదలెవరైనా చనిపోతే మేఘన్న అభయ హస్తం పేరిట ఆర్థిక సహాయం చేస్తుంటే, బీఆర్ఎస్ వారు వాటి పేపరు కటింగ్‌లు సేకరించి ఐటీకి ఫిర్యాదు చేస్తరంట. టిఆర్ఎస్ పార్టీ ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతే ఇక వారి కరపత్రాలు పేపర్లు అమ్ముకుని బతకాల్సిందే అని మినీ ట్యాంక్ బండ్‌కు అంబేడ్కర్ పేరు, కళాభవన్‌కు అంబేద్కర్ పేరు పెడుతున్నట్లు అతనే తెలిపారు బీఆర్ఎస్‌కు ఓట్లేస్తే మోరీలో వేసినట్లే అని. ఎన్నికల్లో నిలబడ్డ మా పార్టీ కౌన్సిలరు అభ్యర్థులను పట్టుకుని ఎల్?ఐసీ చేసే వాలు పాలసీలు చేసుకోవాలని, ఇసుక అమ్ముకోవాలి, కాంట్రక్టులు చేసుకోవాలని ఎద్దేవ చేసి మాట్లాడే మాజీ మంత్రికి వనపర్తిలో 130 ఎకరాలు, పెద్దమందడిలో, కృష్ణానది పక్కన ఫామ్? హౌజ్?లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు నివు ఎంపీటీసీ వి పాలు అమ్మకున్నానని, ట్రాక్టర్లు నడిపానని అన్నడు. మా అమ్మానాన్న బర్లుఇస్తే వ్యవసాయానుబంధంగా పాడిని నమ్మకుని పాలు అమ్మకున్న ఎవరి పని వారు చేసుకోవడంలో తప్పులేదు నెను ఎమ్మెల్యే అయిన తర్వాత పిచ్చితో మాట్లాడుతున్నావు. ఈ ఎన్నికల్లో వనపర్తిలో 33 వార్డులు కాంగ్రెస్? అభ్యర్థులే గెలుస్తారు. మరో 20 ఏండ్ల వరకు నీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు రూ. 72కోట్లతో 12 ట్యాంకులు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హయాంలో పట్టణాలు మున్సిపాలిటీలు గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతున్నాయని, నేడు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో పోటీ చేసిన అభ్యర్థులు శరవంద, వెంకటేష్, జయానంద్, ఎల్ఐసి కృష్ణ, పాకనాటి కృష్ణయ్య, ధనలక్ష్మి, బషీర్, సౌమ్య రఘు, చుక్క జయశ్రీ, రాజు, ఆవుల ప్రతిభ జగదీష్, తోపాటు జూఎఎ సభ్యులు శంకర్ ప్రసాద్, సిపిఐ నాయకులు రమేష్, బాబా, ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి 7వ వార్డును అభివృద్ధి చేస్తా.. కాంగ్రెస్ అభ్యర్థి బీజని బాలమణి భాస్కర్....




**ఆలేరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బీజని బాలమణి భాస్కర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బలమణి భాస్కర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో నుండి ఈ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని నన్ను గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి తెలిపారు. తనను 7వ వార్డు నుండి గెలిపిస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తూ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డులో మంచినీటి సమస్య తీరుస్తానని తెలిపారు. 7వ వార్డులో ఎవరెవరికి పెన్షన్ రావడం లేదు వారందరికీ పెన్షన్ అందే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు చేపడతానని తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య సహాయ సహకారాలతో వార్డు అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 7వ వార్డ్ నుంచి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించలని వారు ఓటర్లను కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సరియైన అభ్యర్థులను ఎన్నుకోండి... సిపిఐ ఎంఎల్ నో డెమోక్రసీ. జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్...

అలేరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య: సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ విజ్ఞప్తి ఆలేరు మున్సిపల్ లకు జరిగే ఎన్నికల్లో సరియైన అభ్యర్థులను ఎన్నుకోవాలని ఓటర్ లకు(ప్రజలను) సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం నాడు ఆలేరు లో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,పార్టీ జిల్లా నాయకులు బేజాడి కుమార్,పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ, చౌటుప్పల్ ప్రాంత నాయకుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాలక వర్గ పార్టీలు ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లు గెలుపే లక్ష్యంగా ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు ఇస్తూ అనేక ఆశలకు, ప్రలోభాలకు గురి చేస్తూ,విచ్చల విడిగా లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తాయని,అడ్డదారిలో,అక్రమ పద్ధతుల్లో గెలువడానికి పూనుకుంటాయని ఇలాంటి సమయంలో ఓటర్ లు ఆచీ తూచీ అడుగులు వేయాలని సమర్ధవంతంగా ఇలాంటి పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపు ఇచ్చారు.బీ జే పీ కి మతం తప్ప మానవత్వం,మమకారం ఉండదని, ప్రజల ఎజెండా ఆ పార్టీకి అసలే లేదని,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుండి తప్పుదోవ పట్టించేందుకు మతం,మూఢత్వం,భక్తి భావనలను ప్రచారం చేస్తాయే తప్ప ప్రజలకు ఓరుగబెట్టేది ఏమీ ఉండదని అందుకు బీ జే పీ 12 సంవత్సరాల పాలనే ఋజువుచేస్తుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ 2023 ఎన్నికల్లో చేసిన ప్రధాన హామీలను అమలు చేయలేక చతికిల పడుతుందని అన్నారు.ఇక బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజాధనాన్ని ప్రాజెక్ట్ ల పేరుతో కేసీఆర్ కుటుంబం,కొంత మంది మంత్రులు కోట్ల రూపాయలను కమీషన్ ల పేరుతో పంచుకున్నారని,అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని,అవినీతి డబ్బులు పంచుకోవడంలో పంచాయతీలు వచ్చి పార్టీలు ఫిరాయింపులకు కూడా పాల్పడ్డారని అన్నారు. సరియైన మార్గంలో నడిచే,ప్రజల కోసం ఆలోచించే,ఎలాంటి అవినీతి,అక్రమాలకు పాల్పడనటువంటి నిజాయితీ కలిగిన,సామాజిక బాధ్యత,ఎలాంటి నేరచరిత్ర లేనటువంటి,ప్రజల అజండాతో ముందుకు వచ్చే అభ్యర్థులను, ప్రజాస్వామిక వాదులను కౌన్సిలర్ లు గా, ఛైర్మెన్ లుగా ఎన్నుకోవాలని కోరారు.

## జోరుగా 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కందుల బాబు జోరుగా ప్రచారం...



**ఆలేరు ఫిబ్రవరి 5 ప్రభాత సూర్య.:** ఆలేరు మున్సిపాలిటీలోని 9 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కందుల బాబు వార్డులో గడప గడపకు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కందుల బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ పది సంవత్సరాల వెనుకకు వెళ్లిందని అన్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. గెలిస్తే వార్డును అభివృద్ధి దశలోకి తీసుకెళ్తానని అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.